క్లుప్తంగా

కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న కాళికాంబదేవి

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గాంధీచౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానంలో శుక్రవారం మాఘమాసం పురస్కరించుకొని కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం అనంతరం వివిధ రకాల పూజలు నిర్వహించి అలంకరించారు. అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించి పుష్పాభిషేకం అనంతరం మహామంగళ హారతులు ఇచ్చారు. శ్రీకాళిమాత సేవా సమితి ఆధ్వర్యంలో రథసప్తమిని పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించి ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణలు చేపట్టారు.

పొదుపుతోనే ఆర్థికాభివృద్ధి

ఉయ్యాలవాడ : పొదుపు మహిళలను ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అన్ని విధాలా సహాయం అందిస్తుందని ఏపీఎం దాసన్న పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో నిర్వహించిన వీఓఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రూపులోని సభ్యులు సమావేశాలు నిర్వహించుకునేలా, గ్రూపు లీడర్లు లావాదేవీలకు సంబంధించి పుస్తక నిర్వహణ చేపట్టేందుకు వీఓఏలు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రుణాలు, స్త్రీనిధి బకాయిలు ఫిబ్రవరి 25వ తేదీలోగా చెల్లించాలని చెప్పారు. సీసీ గంగన్న, సిబ్బంది పాల్గొన్నారు.

'జలజీవన్'పై అవగాహన

శిరివెళ్ల: జలజీవన్ మిషన్ పథకం అమలుపై శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్‌కుమార్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది చివరి నాటికి మిషన్ లక్ష్యం నెరవేర్చాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు.డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో పనులు చేపట్టాలన్నారు. ఎంపీడీఓ ఫణి రాజకుమారి, ఈఓఆర్డీ నాగేంద్ర పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి

నంద్యాల(సిటీ): పట్టణ వాసులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సాయంత్రం లలిత నగర్, గోపాల్ నగర్, దేవనగర్ వార్డులను పరిశీలించారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డీఈఈ జయభారతరెడ్డి, ఏఈ హేమలత ఉన్నారు.

రైతులపై దాడి తగదు

గోస్పాడు: సమస్యలు పరిష్కారించలంటూ ఆందోళన చేస్తున్న రైతులపై దాడికి పాల్పడటం ఎంతవరకు సమంజసమని ఏపీ కౌలురైతు సంఘం అధ్యక్షుడు మార్క్ ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో కార్మిక,కర్షక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలని సూచించారు.

కేంద్రం తీరుపై నిరసన



ర్యాలీ చేస్తున్న కార్మికులు

నంద్యాల(న్యూటౌన్): కార్మిక,ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ వామపక్ష, రైతు సంఘాల నాయకులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస సెంటర్ నుంచి గాంధీ చౌక్ వరకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలతో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడారు. సోమన్న, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, నాగేషులు, తిరుపాలు, భూమిని శ్రీనివాసలు, హరినాథ్ పాల్గొన్నారు. అలాగే సీపీఎం ఆధ్వర్యంలో కార్మిక సంఘాలతో కలిసి టెక్కె మార్కెట్ యార్డు నుంచి మునిసిపల్ కార్యాలయం వరకు కార్మిక ప్రదర్శన, బైక్, ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ కుమార్ ,గౌస్ లక్ష్మణ్, తోట మద్దులు పాల్గొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నంద్యాల(న్యూటౌన్): జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీల్లో నంద్యాలకు చెందిన గురురాజ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చూపారని డైరెక్టర్ షేక్షావలి రెడ్డి శుక్రవారం తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఈ నెల 14న రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి డ్రాయింగ్ పోటీల్లో శ్రావణి, సుబ్బరాయుడు, మధుమోహన్, గౌతం నాయక్ బహుమతులు సాధించినట్లు చెప్పారు.

అనుమతులు ఆలస్యం!

- ముగిసిన వెదురు వేలం
- తరలింపునకు లభించని అనుమతులు
- ఎండిపోతున్న వెదురు బొంగులు
- లబోదిబోమంటున్న కాంట్రాక్టర్లు
- ప్రభుత్వ ఆదాయానికి గండి



ఎండకు ఎండిపోతున్న వెదురు బొంగుల లాటు



వెదుర్లు తరలించేందుకు వేచి ఉన్న లారీ

రుద్రవరం: వెదురు బొంగుల తరలింపునకు అవసరమైన అనుమతులు ఇవ్వడంలో ఆలస్యమవుతోంది. దీంతో బొంగులు ఇతర ప్రాంతాలకు తరలించే ప్రక్రియ నిలిచి పోయింది. వాటితో పాటు ఎండలు అధ/ కంగా ఉంటుండటంతో లాట్లలో పేర్చిన వెదురు బొంగులు ఎండిపోతున్నాయి. వెదుర్లు ఎండి పోయే కొద్ది డిమాండు తగ్గి భారీగా నష్ట పోతామని కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. గతంలో ఎప్పుడు ఇలా జరగలేదని కాంట్రాక్టర్లు వాపోతున్నారు.అటవీ శాఖ ఉన్నతాధికారులు ప్రతి ఏటా లాగే ఈ ఏడాది వెదురు సేకరణ పనులు ప్రారంభించారు. నల్లమల అటవీ ప్రాంతంలోని నాలుగు కూపుల (ఏరియాల) నుంచి వెదురు సేకరణ, రుద్రవరంలోని కలప డిపోకు తరలింపు, అక్కడ తరగతుల వారీగా పేర్చడం వంటి వాటికి టెండర్ ప్రక్రియ నిర్వహించారు. ఆ ప్రక్రియ పూర్తి కాగనే టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు అడవి నుంచి వెదురు సేకరించి డిపోకు తరలించి గ్రేడ్‌ల వారీగా విభజించి లాట్లుగా పేర్చారు. గత నెలలో అనివార్య కారణాలతో వెదురు వేలం నిర్వహించలేదు. ఈ నెల 5వ తేదీన నంద్యాల డీఎఫ్‌ఓ అనురాగ్‌మీనా 6 లాట్ల వెదుర్లకు వేలం నిర్వహించారు. ఆ వేలంలో వివిధ ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లు డిపాజిట్లు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. వేలం ప్రక్రియ ముగిసింది. వేలం జరిగిన మూడు నాలుగు రోజుల్లో వెదుర్లను డిపో నుంచి బయటకు తరలించుకునేందుకు కాంట్రక్టర్లకు అనుమతులు ఇవ్వాల్సి ఉంది. అయితే వేలం జరిగి 11 రోజులు గడిచినా ఉన్నతాధికారులు వెదురు తరలింపునకు అనుమతులు ఇవ్వలేదు. అనుమతులు ఆలస్యమయ్యే కొద్ది పచ్చగా ఉండే వెదురు బొంగులు ఎండ తీవ్రతకు ఎండి వెలవెలబోతున్నాయి. ఇలా అయితే తాము వాటిని ఎలా విక్రయించుకోవాలని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. వెదురు లాట్లు బయటకు వెళ్లక పోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు డిపోలో ఎక్కడి ఎదుర్లు అక్కడే చిందర వందరగా పడి ఉన్నాయి. ఈ విషయంపై స్థానిక కలప డిపో ఫారెస్టర్ నాగరాజును వివరణ కోరగా.. ఫైలు నంద్యాల డీఎఫ్‌ఓ ఆఫీసులో ఉందని, ఆయన సంతకం చేయగానే వెదురు తరలింపు ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి



అరుణ హోమం పూర్ణాహుతి గావిస్తున్న దృశ్యం



రుద్రవరంలో వేంకటేశ్వరస్వామికి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాల(వ్యవసాయం): స్థానిక సంజీవనగర్ రామాలయంలో రథసప్తమి వేడుకలను శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు. లోక కల్యాణం కోసం సూర్యారాధన, సూర్య నమస్కారాలు, లక్ష్మీగణపతి, ధన్వంతరి హోమాలు జరిపించారు. ఉత్సవ మూర్తికి ప్రత్యేక అభిషేకాల అనంతరం విశేషంగా అలంకరించారు. తదుపరి నవగ్రహ, సుదర్శన, అరుణ హోమం చేపట్టి పూర్ణాహుతి గావించారు. సభ్యులు సముద్రాల సూరయ్య, దేవరశెట్టి శ్రీనివాసులు పాల్గొన్నారు.

రుద్రవరం: కొండమాయపల్లె పంచాయతీ మజరా వెలగలపల్లె పొలిమేరలో వెలసిన లక్ష్మీ గోదా సమేత వాసాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రథ సప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిర్వాహకుల ఆధ్వర్యంలో అర్చకులు గోపీ శర్మ స్వామివారిని అభిషేకించి ప్రత్యేక అలంకరించారు. ఉత్సవమూర్తిని మండపంలో కొలువు దీర్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నంద్యాల నుంచి వచ్చిన బాలికల కూచిపూడి భరత నాట్యం ఆకట్టుకుంది. అనంతరం ఉత్సవమూర్తులను రథంపై అధిష్టింపజేసి రథోత్సవం జరిపించారు.

నంద్యాల ఖ్యాతిని చాటండి



సిద్ధం శివరాం, ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా రవిని సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): నంద్యాల ఖ్యాతిని సిద్ధం శివరాం చాటాలని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా అన్నారు. ప్రభుత్వం సిద్ధం శివరాంను ఏపీపీఎస్సీ మెంబర్‌గా ఎంపిక చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపల్ టౌన్ హాల్‌లో శుక్రవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, బలిజ సంఘం ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు హాజరై శివరాంను సన్మానించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అప్పగించిన పదవికి వన్నె తేవాలని సూచించారు. రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పీపీ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వర రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు చంద్రశేఖర్, సునీత అమృతరాజ్, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, సైమన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కై పరాముడు, రాష్ట్ర కాపు జేఏసీ ప్రతినిధి బాలీశ్వరయ్య, కాపు సంఘం నాయకులు వర్ధంశెట్టి రాజారాం, జగన్ ప్రసాద్, చిమ్మారవి, కాంతిరామ్ ప్రసాద్, రాజశేఖర్, రాజగోపాల్, నాగన్న, సోమశేఖర్ రెడ్డి, శ్రీరాములు, కృష్ణమోహన్, మల్లికార్జున, దండె బుజ్జయ్య, రామచంద్రుడు, సుధాకర్, పార్థసారథి, విజయభాస్కర్, రమణ, శంకరయ్య పాల్గొన్నారు.





స్వామి, అమ్మవార్లకు కల్యాణం నిర్వహిస్తున్న పండితులు, వేడుకను తిలకిస్తున్న భక్తులు

కనుల పండువగా కల్యాణోత్సవం

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని భద్రావతి భావనారాయణస్వామి కల్యాణ మండపంలో శుక్రవారం రథసప్తమిని పురస్కరించుకొని పట్టణ పద్మశాలీయ సంఘం ఆధ్వర్యంలో భద్రావతి సమేత భావ నారాయణస్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. వేదమంత్రాల సాక్షిగా అమ్మవారి స్వామి వారికి కంకణ ధారణతో ప్రారంభమై కల్యాణం, తలంబ్రాలు తదితర కల్యాణ ఘట్టాలన్నీ వైభవంగా వేదపండితులు నిర్వహించారు. పెళ్లి పెద్దలుగా గాజుల వేణుగోపాల్, పద్మావతి దంపతులు, వైఎస్సార్‌సీపీ మాజీ కౌన్సిలర్ పున్నాశేషయ్య, కౌన్సిలర్ పున్నా రాజేశ్వరి దంపతులు వ్యవహరించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లకు గ్రామోత్సవం జరిపించాచారు.

జగనన్నతోనే పథకాల కొనసాగింపు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

నంద్యాల(అర్బన్): ఐదేళ్లుగా అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని బిల్లలాపురం గ్రామంలో రూ.82 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, సీసీ రోడ్లు, డ్రైనేజీలను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ రవణమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో ఇప్పటివరకు రూ.244 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కొత్తపల్లె నుంచి భీమవరం వరకు రూ.3.50 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి అభివృద్ధికి కృషి చేశారని, ప్రజలందరికీ మేలు చేస్తున్న జగనన్నను మరోసారి ఆదరించాలని అభ్యర్థించారు. టీడీపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దని చెప్పారు. గతంలో పథకాలను ఎలా అమలు చేశారో ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. అనంతరం సొంత స్థలాలను గ్రామాభివృద్ధి కోసం ఇచ్చిన గ్రామ పెద్దలు వెంకటకృష్ణారెడ్డి, పెద్దరామకృష్ణారెడ్డి, చిన్నరామకృష్ణారెడ్డిని అభినందించారు. ఏపీపీఎస్సీ మెంబర్ సిద్ధం శివరాం, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, బసవేశ్వరరెడ్డి, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, నాయకులు వెంకటసుబ్బయ్య, శ్రీరాములు, రంగయ్య, మద్దిలేటి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అహోబిలంలో స్వల్ప ఉద్రిక్తత

ఆళ్లగడ్డ: అహోబిలంలో అటవీశాఖ అధికారులు, పావన నరసింహస్వామికి వెళ్లే భక్తులకు మధ్య శుక్రవారం రాత్రి స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రతి శనివారం పావన నరసింహస్వామి వారిని సేవించే భక్తులు శుక్రవారం రాత్రి అక్కడకు చేరుకుని నిద్ర చేసి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీ. అయితే ఇటీవల అటవీశాఖ ఎగువ అహోబిలం నుంచి పావన క్షేత్రం వరకు వన్యప్రాణుల అభయారణ్యంగా ప్రకటించింది. దీంతో రాత్రి సమయంలో ఈ ప్రాంతంలో జనాలు సంచరించకూడదని ఆదేశాలు జారీ చేశారు. భక్తుల కోరిక మేరకు మధ్యాహ్నం లోపు స్వామిని దర్శించుకుని వెళ్లేలా, శుక్రవారం ఒక్క రోజు రాత్రి చిన్న వాహనాలు మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. అయితే కొందరు భక్తులు శుక్రవారం రాత్రి లారీలో వెళ్లేందుకు రావడంతో బేస్ క్యాంపు వద్ద అటవీ అటవీ అధికారులు అడ్డుకోవడంతో భక్తులు ఎగువ, దిగువ అహోబిలం ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన తెలపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం చోటుచేసుకొని స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారిని అనుమతించడం సమస్య సద్దుమణిగింది.



రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శుద్దుల కృష్ణుడు. ఆయనకు పదవి లభించడంపై రుద్రవరం మండలంలోని నర్సాపురం గ్రామస్తులు గంగులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. - ఆళ్లగడ్డ

పోలింగ్ కేంద్రాల పరిశీలన



డబ్ల్యూ గోవిందిన్నెలో వసతులపై ఆరా తీస్తున్న తహసీల్దార్ నాగరాజు

దొర్నిపాడు: మండలంలోని 26 పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ నాగరాజు శుక్రవారం పరిశీలించారు. విద్యుత్, ఫ్యాన్లు, లైటింగ్, మరుగుదొడ్లు వంటి వసతులపై ఆరా తీశారు. అలాగే దివ్యాంగుల కోసం ర్యాంప్‌లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యత్మాక పోలింగ్ కేంద్రాల గురించి వివరాలు సేకరించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా వసతులు లేకపోతే సమాచారమివ్వాలని సూచించారు. వీఆర్‌ఓలు మురళీమోహన్, నాగేష్, నారాయణస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

నంద్యాల(వ్యవసాయం): ఈ నెల 21 నుంచి 29వ తేదీ వరకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ చేపడుతున్న ప్రజాపోరు యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాటాడారు.

పంచాయతీ కార్మికుడు మృతి

శిరివెళ్ల: యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ కాంట్రాక్ట్ వర్కర్ సాలాది రోగెన్న అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ తరపున అంత్యక్రియల కోసం సర్పంచ్ అయ్యలూరి సుభహన్, కార్యదర్శి వెంకటేశ్వర్లు కార్మికుడి కుటుంబానికి రూ.10వేలు, మండల మాజీ ఉపాధ్యక్షుడు గాజ కృష్ణారెడ్డి రూ. 3వేలు అందజేశారు. ఉప సర్పంచు సత్తార్ ప్రతాపరెడ్డి, ఎంపీటీసీ నసీమూన్, పెద్దలాల్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

నంద్యాల(న్యూటౌన్): దళితుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో దళిత హక్కుల పోరాట సమితి డైరీలను ఆవిష్కరించారు. డీహెచ్‌పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రసాద్, అధ్యక్ష, కార్యదర్శులు చెన్నయ్య, ప్రభాకర్, భాస్కర్, సోమన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో పేదలందరికీ వైద్యం



ఈసీజీ చేస్తున్న దృశ్యం

గోస్పాడు: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలందరికీ వైద్యసేవలందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీడీఓ అనసూయ, ఎంఈఓ అబ్దుల్ కరీం పేర్కొన్నారు. మండలంలోని యాళ్లూరు-1 సచివాలయ పరిధిలో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ప్రవీణ్ కుమార్, భార్గవి, అనిత, మురళి మనోహర్ వైద్య సేవలు అందించారు. శిబిరంలో 340 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ రత్యమ్మ, ఉప సర్పంచ్ నాగేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు భారతి, కళ్యాణి పాల్గొన్నారు.

చాగలమర్రి: స్థానిక 5వ సచివాలయ పరిధిలోని ప్రాథమిక మెయిన్ పాఠశాలలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యులు షేక్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జనరల్ సర్జరీ నిపుణులు ఖాజా నాయబ్ రసూల్, జనరల్ మెడిసిన్ నిపుణుడు సామిత్, కంటి వైద్య సహాయకురాలు సౌజన్య వైద్య సేవలు అందించారు. 403 మంది వైద్య సేవలు పొందారు.79 మందికి రక్త పరీక్షలు నిర్వహించారని డాక్టర్ షేక్ ఇమ్రాన్ తెలిపారు. అలాగే 20 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ గువ్వ రామలింగేశ్వర రెడ్డి, సీహెచ్‌ఓ మహబూబ్ హుసేన్, ఫార్మాసిస్ట్ రాజేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉయ్యాలవాడ : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో నిపుణులైన వైద్యులు పేదలకు వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారని సింగిల్‌విండో చైర్మన్ పోచా వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బోడెమ్మనూరు గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో 510 మందికి వైద్యాధికారులు చంద్రశేఖర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, ప్రియాంక, రమేష్ వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈసీజీ, కంటి చూపు పరీక్షలు, రక్త పరీక్షలు చేశారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మీసువర్ణ పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభం

నంద్యాల(అర్బన్): పట్టణ శివారులో వెలసిన మూల మఠం భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం అన్న వితరణ కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు సన్నల వెంకటరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మార్చి 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. శివ, అయ్యప్ప, గోవింద మాలాధారులు, బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మార్చిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

శిరివెళ్ల: మార్చి లోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని హౌసింగ్ డీఈ నాగరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతు నియోజకవర్గంలో 9,513 ఇళ్లు పూర్తి కాగా మరో 2,485 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అలాగే మండలంలో 1,583 ఇళ్లు మంజూరు కాగా ఇంత వరకు 738 పూర్తయ్యాయన్నారు. నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.19.65 కోట్ల బిల్లులు మంజూరయ్యాయని చెప్పారు. ఎన్నికలతో నిమిత్తం లేకుండా నిర్మాణాల్లో ఉన్న వారందరికీ బిల్లులు మంజూరవుతాయన్నారు. అలాగే 2,794 కొత్తగా ఇళ్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఎంపీడీఓ ఫణి రాజకుమారి, ఏఈ నాగేశ్వర్ పాల్గొన్నారు.

పొదుపు మహిళలతో జలజీవన్ పనులు

రుద్రవరం: జలజీవన్ మిషన్ కింద మంజూరైన పనులను పొదుపు సంఘాల మహిళలతో చేయించాల్సి ఉందని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం కల్పలత, ఈఓపీఆర్డీ శ్రీనివాసశర్మ, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెలుగు సీసీలతో సమావేశం నిర్వహించి జల జీవన్ పనులు చేయించే విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఆయా గ్రామాల్లో పొదుపు మహిళలతో కలిసి కమిటీ ఏర్పాటు చేసి పైప్ లైన్, కుళాయిల ఏర్పాటు వంటివి చేయించాలని చెప్పారు.

రేపు హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

నంద్యాల(న్యూటౌన్): స్థానిక ఎస్‌పీజీ పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 18వ తేదీన ఆదివారం నంద్యాల జిల్లా మహిళల, పురుషుల హ్యాండ్ బాల్ జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు మహబూబ్ బాషా, సుధాకర్, రాజ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎంపికైన జిల్లా జట్లు నంద్యాలలో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగే 52వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటాయని చెప్పారు. ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని సూచించారు.

పురస్కారాలకు 136 మంది ఎంపిక

దొర్నిపాడు: మండలంలోని 136 మంది వలంటీర్లకు త్వరలో పురస్కారాలు అందజేయనున్నట్లు ఎంపీడీఓ సుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. సేవా వజ్రకు పల్లవి (బుర్రారెడ్డిపల్లె), సేవారత్నకు రామ లింగేశ్వరి(కొండాపురం), మానస (గుండుపాపల), నాగార్జున (డబ్లూ గోవిందిన్నె), నాగఅంజనమ్మ (బుర్రారెడ్డిపల్లె), మహేంద్ర(క్రిష్టిపాడు), మిగత వారు సేవామిత్రకు ఎంపికై నట్లు చెప్పారు. సేవావజ్రకు రూ.45వేలు, సేవారత్నకు రూ.30, సేవా మిత్రకు రూ.15వేలతో పాటు శాలువ, ప్రశంసాపత్రం, మెడల్‌తో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సత్కరిస్తారని వివరించారు.

విద్యార్థులు సంస్కారం అలవర్చుకోవాలి

నంద్యాల(న్యూటౌన్): విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం అలవర్చుకోవాలని, తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజంలో గొప్ప వ్యక్తులుగా రాణించాలని అంతర్జాతీయ విశ్వహిందూపరిషత్ మాజీ అధ్యక్షుడు రాఘవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎయిమ్ ఫర్ సేవ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు స్కూల్ బ్యాగులు, చెస్, క్యారం బోర్డులు అందజేశారు.